క్లుప్తంగా

ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రతాప్‌రెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని దండుపల్లి టెల్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో ప్రజాప్రతినిధులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం జరిగిన వేడుకల్లో జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటెరు ప్రతాప్‌రెడ్డి, డీసీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సారెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ పురం నవనీత, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, సర్పంచ్‌లు నాగభూషణం, పూల అర్జున్, నర్సయ్య, లక్ష్మి, ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, నాయకులు వెంకట్‌గౌడ్, చంద్రశేఖర్, భిక్షపతి, తదితరులున్నారు. కాగా వీరిని గౌడ సంఘం తరపున అందరిని సన్మానించి, అమ్మవారి ఫొటోలను అందజేశారు.

కష్టపడితేనే బంగారు భవిష్యత్

పెద్దశంకరంపేట(మెదక్): విద్యార్థులు కష్టపడితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని పేట ఎస్ఐ బాలరాజు అన్నారు. మంగళవారం పెద్ద శంకరంపేటలోని కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులకు ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైబర్ నేరాలు, సెల్‌ఫోన్ వాడకంతో వచ్చే అనర్థాలపై వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగరాణి, ఏఎస్ఐ సునీత సిబ్బంది పాల్గొన్నారు.

'వివాదాస్పద స్థలంలోకి వెళ్లకూడదు'



ఇరు వర్గాలతో మాట్లాడుతున్న సీఐ

నర్సాపూర్ రూరల్: వివాదాస్పద స్థలంలోకి ఎవరు వెళ్లకూడదని నర్సాపూర్ సీఐ షేక్ లాల్ మదార్ నర్సాపూర్ మండలంలోని చిప్పల్‌తుర్తి గ్రామస్తులకు సూచించారు. మంగళవారం చిప్పల్‌తుర్తి గ్రామంలో వివాదాస్పదంలో ఉన్న భూమిలో కొంతమంది అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నించగా మరో వర్గం వారు వ్యతిరేకించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ అవతరణం నేలకొంది. ఈ సమాచారం తెలుసుకున్న సీఐ షేక్‌లాల్ మదర్, ఎస్ఐ శివ కుమార్ పోలీస్ సిబ్బందితో చిప్పల్‌తుర్తికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయించి నచ్చ చెప్పడంతో శాంతించారు.

గౌడ సంఘం కమిటీల ఏర్పాటు

నర్సాపూర్: తెలంగాణ గౌడ సంఘం నర్సాపూర్ మండల కమిటీతో పాటు గౌడ యువజన సంఘం మండల కమిటీని మంగళవారం గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ నియమించారు. మండల గౌడ సంఘం అధ్యక్షుడిగా నర్సాపూర్‌కు చెందిన ఆంజనేయులుగౌడ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా అశోక్‌గౌడ్, రాజాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గణేశ్, కోశాధికారిగా భిక్షపతిగౌడ్ తదితరులను నియమించారు. తెలంగాణ గౌడ సంఘం అనుబంధంగా యువజన గౌడ సంఘం మండల కమిటీని ఏర్పాటు చేశామని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు అశోక్‌గౌడ్ చెప్పారు. మండల గౌడ యువజన కమిటీ అధ్యక్షుడిగా సాయిశరణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్, నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా సాయిరాంగౌడ్, కార్యదర్శులుగా రామాగౌడ్, నరేశ్‌గౌడ్, అధికార ప్రతినిధిగా కృష్ణగౌడ్, కోశాధికారిగా ఆంజనేయులుగౌడ్ లను నియమించారు.

గ్రామసభ

నిజాంపేట(మెదక్): మండలంలోని నంది గామ గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం కాళేశ్వరం కాల్వ భూనిర్వాసితులు భూములు కోల్పోతున్న 40 మంది రైతులతో మండల తహసీల్దార్ ప్రభాకర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఆర్డీఓ ఆఫీసర్ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ ప్రభాకర్ మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 13, మల్లన్న సాగర్ కాల్వ ద్వారా డిస్ట్రిబ్యూషన్ 8 ఆర్ కెనాల్ కాల్వ నిర్మాణం కోరకు 40 మంది రైతులకు సంబంధించి 12 ఎకరాల భూమిలోని కాల్వ పనులు చేపట్టడానికి భూములు ఇవ్వాలని సూచించారు. రైతులు మా భూముల్లో నుంచి కాల్వ పనులు జరగనివ్వమని తహసీల్దార్‌కు రైతుల డిమాండ్స్ పత్రాన్ని తహసీల్దార్ ప్రభాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లద్ద ప్రీతి, ఆర్ఐ గంగాధర్ గౌడ్, కార్యదర్శి అరిఫ్ హుస్సేన్, రైతులు ప్రభాకర్, నర్సారెడ్డి, రాంచంద్రం, మల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు రాని సమావేశం ఎందుకు?

హవేలిఘనాపూర్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల మండిపాటు



మాట్లాడుతున్న ఎంపీపీ నారాయణరెడ్డి

మెదక్‌జోన్: అధికారులు రాని మండల సర్వసభ్య సమావేశం ఎందుకని పలువురు సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హవేలిఘనాపూర్ సర్వసభ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా, మండల స్థాయి అధికారులు హాజరు కాలేదు. ఈ విషయంపై పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మాట్లాడుతూ.. అధికారులు లేని సభ నిర్వహించడం ఎందుకని మండిపడ్డారు. వచ్చే సమావేశానికైనా అధికారులు అందరు విధిగా హాజరు కావాలని సభ్యులు డిమాండ్ చేశారు. లేనిచో మండల సభను బహిష్కరిస్తామన్నారు. అనంతరం లింగ్సాన్‌పల్లి సర్పంచ్ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్ధి ఉత్సవాలు, కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్‌లందరూ సొంత నిధులు వెచ్చించామని, ఆ డబ్బులును వెంటనే చెల్లించాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. త్వరలోనే అందరి డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పలు గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ.. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన వ్యవసాయ శాఖ అధికారి అలాంటి సమస్యలు రాకుండా చూస్తామని తెలిపారు.

మౌలిక సదుపాయాలు కల్పించాలి



శీలాంపల్లి పోలింగ్ బూత్ వద్ద తహసీల్దార్ ముసాద్దీక్

చిలప్‌చెడ్ (నర్సాపూర్): మండలంలోని గ్రామాల్లోని పోలింగ్ బూతుల్లో మౌలిక సౌకర్యాలను పరిశీలించామని తహసీల్దార్ ముసాద్దీక్ అన్నారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని సోమక్కపేట, రాందాస్‌గూడ, జగ్గంపేట, శీలాంపల్లి గ్రామాల్లో డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్ చండూర్, చిట్కుల్, గుజిరితండా, బద్రాతండాల్లోని పోలింగ్ బూతులను పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలింగ్ బూతులను సందర్శించి, వాటిలో తాగు నీటి వసతి, విద్యుత్, లైటింగ్, ఫ్యాన్, ర్యాంపు, ప్రహరీ, టాయ్‌లెట్స్ తదితర వసతులు ఉన్నాయో, లేదో పరిశీలించామన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ రవిప్రసాద్, ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

మెదక్‌జోన్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ముందున్న మురికి కాలువ సమస్యను పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా.. పట్టించుకోవడంలేదని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మెదక్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థినిలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ మాట్లాడుతూ.. సమస్యను పరిష్కరించాలని కళాశాల విద్యార్థులు కలెక్టర్ కూడా వినతి పత్రం అందజేసిన స్పందించ లేదన్నారు. సరిపడా గదులు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు జగన్ జిల్లా నాయకులు భాను చందర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఆయా బ్యాంక్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, బ్యాంక్‌ల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అల్లాదుర్గం(మెదక్): ప్రశంస పత్రాలతో విద్యార్థులు



పెద్దశంకరంపేటలో ..



పాపన్నపేట(మెదక్): విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం



మనోహరాబాద్‌లో..



శివ్వంపేట(నర్సాపూర్): విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం



చిన్నశంకరంపేట జెడ్పీపాఠశాలలో..



చేగుంట(తూప్రాన్): బహుమతులతో విద్యార్థులు



గుంతలు తీసే పనులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ నవీన్‌కుమార్

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

శివ్వంపేట(నర్సాపూర్): నాటిన ప్రతీ మొక్కను సంరక్షించినప్పుడే హరితహారం లక్ష్యం నెరవేరుతుందని ఎంపీడీఓ నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని శభాష్‌పల్లి గ్రామంలోని మొక్కలు నాటేందుకు గుంతలు తీసే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 9వ విడత హరితహారంలో భాగంగా మండలంలోని 37 గ్రామ పంచాయతీల్లో లక్ష 26 వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. అందులో భాగంగా గుంతలు తీసే పనులు నెలఖరు వరకు పూర్తి చేయాలని సూచించారు. అవసరం ఉన్న చోట్లలో మొక్కలు నాటి వారి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున జూలై మొదటి వారంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పార్వతిసత్యం, ఏపీఓ అనీల్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ దామోదర్ ఉన్నారు.

హరితహారం లక్ష్యం పూర్తి చేయాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): హరితాహారంలో అనుకున్న లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ శశిప్రభ అన్నారు. మంగళవారం ఆమె చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీఓ శరత్‌కుమార్ మాట్లాడుతూ మండలంలోని 19 గ్రామాల్లో ఈ విడత హరితహారంలో 80 వేల మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్యాంకుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తాం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నర్సాపూర్: బూత్ స్థాయి నుంచి బీజేపీ బలోపేతం అవుతుందని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ చెప్పారు. మంగళవారం మేరా బూత్ సబ్సే మజ్బూత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్టీ గ్రామ స్థాయి, బూత్ స్థాయి నుంచి బలోపేతం అవుతుందన్నారు. ప్రధానమంత్రి కార్యక్రమాన్ని మురళీయాదవ్‌తో పాటు పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, పార్టీ కౌన్సిలర్లు, రాజేందర్, బుచ్చేష్‌యాదవ్, యాదగిరి, పార్టీ నాయకులు ఆంజనేయులుగౌడ్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

దూసుకెళ్లిన ఆర్టీసీ బస్సు: తప్పిన ప్రమాదం

కౌల్దారం(నర్సాపూర్): ఎదురుగా వస్తున్న కారు పైకి ఆర్టీసీ బస్సు దూసుకెళ్లిన ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారు త్రుటిలో ప్రమాదం నుంచి బయటపడ్డ సంఘటన మండల పరిధిలోని చిన్న ఘనాపూర్ శివారులోని ఏడుపాయలు కమాన్ వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ప్రమాదానికి సంబంధించి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు... వెల్దుర్తి మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన సురేశ్ మరో ఇద్దరు కలిసి మెదక్ వైపు నుంచి ఇద్దరు తమ కారులో జోగిపేట వైపు వస్తున్నారన్నారు. ఇదే సమయంలో సంగారెడ్డి డీపోకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు మెదక్ వైపు వెళ్తూ ఏడుపాయల కమాన్ మూలమలుపు వద్ద కారు పైకి దూసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతిన్నగా కారులో ఉన్నవారు సురక్షితంగా ప్రమాదం నుంచి బయట పడ్డట్లు ఎస్ఐ తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆలయానికి విరాళం



ధర్మాసాగర్ హనుమాన్ ఆలయానికి విరాళం అందజేస్తున్న ఆవుల రాజిరెడ్డి

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని ధర్మసాగర్‌గేట్‌వద్ద నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి మంగళవారం సందర్శించి రూ. 21 వేలు విరాళం అందజేశారు. దీంతోపాటు మండలంలోని దేవులపల్లితండాలో నిర్మాణంలో ఉన్న శ్రీజగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని పరిశీలించి నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు రఘు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మల్లేశ్వరి, రాములు, రాజు, ప్రదీప్, బాల్యనాయక్, పాండునాయక్, కమల్‌నాయక్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **చిలప్‌చెడ్ ఎంపీఓగా శరత్‌కుమార్ రెడ్డి**



చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ మండల ఎంపీఓగా శరత్ కుమార్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రేగోడ్ మండలంలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ఆయన డిప్యూటేషన్‌పై చిలప్‌చెడ్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని గ్రామాల్లో ఏ సమస్యలున్న తన దృష్టికి తీసుకొస్తే, సమస్య పరిష్కరించేలా చర్య తీసుకుంటానన్నారు.

◆ **బగలాముఖీ ఆలయంలో విశేష పూజలు**



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ ఆలయంలో మంగళవారం వేద పండితుడు, బగలాముఖీ ఉపాసకుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. యాదాద్రి ప్రధాన అర్చకులు సత్యనారాయణశర్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు శివకుమార్‌గౌడ్, జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సితారం తండాలో..

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని సితారం తండాలో మంగళవారం ఎల్లమ్మ, దుర్గమ్మ ఆలయాల్లో పూజ మహోత్సవం నిర్వహించారు. తండా వాసులు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి పాల్గొని పూజలు చేసి, ఆలయ అభివృద్ధికి రూ.15 వేలు అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సుదర్శన్ ఉన్నారు.

◆ **పాఠశాల తనిఖీ**

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని రామాయిపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలను(విశ్వవాణి స్కూల్) మండల నోడల్ అధికారి, కాంప్లెక్స్ హెచ్‌ఎం సాంబయ్య జిల్లా అధికారుల ఆదేశానుసారం మంగళవారం తనిఖీ చేశారు.

◆ **మినీ ట్యాంక్‌లు ప్రారంభం**

నిజాంపేట(మెదక్): మండలంలోని చల్మెడ గ్రామంలో మంగళవారం 7,9 వ వార్డులో దాతల ఆర్థిక సహకారంతో మినీ టాంక్ నిర్మాణాలను గ్రామ సర్పంచ్ చప్పెట నరసింహారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేశ్, వార్డు సభ్యులు రవీందర్ కిష్టయ్య, దేవరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

◆ **సమ్మె నోటీసు అందజేత**

నిజాంపేట(మెదక్): గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని మండల పరిధిలోని కార్మికులు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ వినయ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్, మండలాధ్యక్షుడు ప్రవీణ్, రాజశేఖర్, రమేశ్, ఎల్లయ్య, తిరుమల్, రాజు, మల్లేశం, రవి, పోచవ్వ, జమున, ఇంద్ర, ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

◆ **ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయండి**

మెదక్ మున్సిపాలిటీ: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రభుత్వానికి సిఫారస్ చేయాలని కోరుతూ ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం కలెక్టర్ రాజర్షిషాకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌గుప్తా, శివరామకృష్ణ, రవీందర్‌గుప్తా, మల్లేశం, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

◆ **సన్మానం**



రామాయంపేట(మెదక్): ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా పూర్తిస్థాయిలో బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ లింబాద్రిని మంగళవారం స్నేహ విద్యా సంస్థల చైర్మన్ సత్యనారాయణ సన్మానించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ, సాహిత్య అకాడమీ చైర్మన్ గౌరీశంకర్, కార్యదర్శి బాలాచారి తదితరులున్నారు.

◆ **ఈకేవైసీ తప్పనిసరి**

నిజాంపేట(మెదక్): మండలంలోని పలు గ్రామాల రైతులు పీఎం కిసాన్ ఈ కేవైసీని తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సతీశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, కావేరి, గణేశ్ తదితరులున్నారు.

◆ **సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ**

కౌల్దారం(నర్సాపూర్): ఏటిగడ్డ మాందాపూర్‌లో మంగళవారం మండల బీజేపీ ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్‌గౌడ్, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సిద్ధిరాంరెడ్డి, గ్రామ బూత్ అధ్యక్షుడు వెంకట్, జిల్లా దళిత మోర్చా నాయకుడు సుధాకర్ పాల్గొన్నారు.

◆ **క్షతగాత్రులకు ఎమ్మెల్యే సాయం**



చేగుంట(తూప్రాన్): బైకు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు సహాయం అందించిన సంఘటన మండలంలోని రుక్మాపూర్ శివారులో మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. తొగుట మండలం లింగాపూర్‌కు చెందిన కొంగరి రవి, భార్య శోభతో కలిసి పులిమామిడి కిష్టాపూర్‌లోని బంధువుల ఇంటికి బైక్‌పై వచ్చి తిరుగు ప్రయాణంలో చేగుంట వైపుకు వస్తున్నారు. ఈ క్రమంలో రుక్మాపూర్ శివారులో కుక్కను తప్పించబోయిన బైకు అదుపుతప్పి పడిపోగా రవికి తీవ్ర గాయాలైనాయి. అదే దారిలో వెళ్తున్న ఎమ్మెల్యే కారు నిలిపి క్షతగాత్రులకు సహాయక చర్యలు చేపట్టి, జిల్లా స్థాయి వైద్యసిబ్బందికి, 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఆస్పత్రి ఖర్చులకు కొంత నగదును అందించి తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాద విషయంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్ తెలిపారు.

◆ **నిరుపేదలకు పట్టాలు ఇవ్వాలి**

వెల్దుర్తి(తూప్రాన్): ఎలాంటి ఆసరా లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్టేషన్ మాసాయిపేట వాసులు అన్నారు. గ్రామంలో కొంతమంది నిరుపేదలు ఉన్నారని వారిని గుర్తించి జీఓ 58 కింద ప్రభుత్వ స్థలాలు ఇవ్వాలని గ్రామస్తులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

◆ **ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం**

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి వద్ద అన్ని గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు మంగళవారం ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టి బొమ్మను శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ తాలూకా ప్రెసిడెంట్ దిగంబర్ ముదిరాజ్ నర్సాపూర్ రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశ్ , కరుణ, మురళీ, మైసయ్య, వెంకట్, హస్తాల్పూర్ రాజు, గడ్డమీద రాములు పాల్గొన్నారు.

◆ **కూచారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి**

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కూచారం గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీఆర్ఎస్ నాయకులు మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్‌కు వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. వీరిలో బీఆర్ఎస్ నాయకులు ఉదయ్‌రంజన్‌గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ రఘుగుజ్జి, సుధాకర్‌రెడ్డి, కృష్ణ, సామ్యేల్, రత్నం తదితరులున్నారు.

◆ **దాతల సహాయం వెలకట్టలేనిది**

శివ్వంపేట(నర్సాపూర్): ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సాయం వెలకట్టలేనిదని పిల్లుట్ల సర్పంచ్ పెద్దపులి రవి అన్నారు. మంగళవారం మండలంలోని పిల్లుట్ల ఉన్నత పాఠశాలకు దాత శ్యాలెందర్‌గుప్తా మినరల్ వాటర్ క్యూరీ పై అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సురేశ్‌రెడ్డి, ఉప సర్పంచ్ నర్సమ్మ పాల్గొన్నారు.

◆ **రైతుబంధు వివరాల సేకరణ**

చిలప్‌చెడ్(నర్సాపూర్): గిరిజనులకు ప్రభుత్వం అందజేసే పోడు భూముల రైతుబంధు వివరాలు సేకరించామని మంగళవారం మండల వ్యవసాయాధికారి బాల్‌రెడ్డి అన్నారు. ఏఈఓలు రమ్య, భూపాల్, పోడు రైతులు పాల్గొన్నారు.

◆ **బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

చిన్నశంకరంపేట(మెదక్): బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఇప్కో జాతీయ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ చిన్నశంకరంపేట మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో ఇప్కో జాతీయ డైరెక్టర్ సమావేశం నిర్వహించారు. సోమవారం మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నివాస గృహంలో చిన్నశంకరంపేట మండలానికి చెందిన సోషల్ మీడియా కో ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, బండారు స్వామి, మండల నాయకులు పాల్గొన్నారు.

◆ **మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేయండి**

మెదక్ కలెక్టరేట్: మెదక్‌లో బ్లడ్‌బ్యాంక్ సెంటర్ మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేయాలని రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు సింగం శ్రీనివాసరావు కలెక్టర్ రాజర్షిషాను కోరారు. మంగళవారం నూతన కార్యవర్గం అనంతరం కలెక్టర్ రాజర్షిషా, జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శినిలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించినట్లు శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రమేశ్, ప్రతిమాసింగ్, ఆర్డీఓ సాయిరాం, కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, కార్యదర్శి సుభాష్‌చంద్రబోస్, కోశాధికారి శ్రీనివాసశర్మ, ప్రభురెడ్డి, దేమె యాదగిరి, సత్యనారాయణ, రమేశ్, దామోదర్, ప్రసాద్, డాక్టర్ గోవింద్, నవాజ్, పాల్గొన్నారు.

◆ **కుంట శిఖంలో పనులు చేసిన వారిపై కఠిన చర్యలు**

మనోహరాబాద్(తూప్రాన్): కుంట శిఖంలో ఎలాంటి పనులు చేసిన వారిపైన కఠిన చర్యలు తప్పవని ఇరిగేషన్ ఏఈ అనూరాధ హెచ్చరించారు. మంగళవారం ఏఈ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారులోని 377 సర్వేనంబర్‌లోని రోడ్డాయి కుంట భూమిని ఏవరైనా కబ్జా చేసినా, ఎఫ్టీఎల్‌లో ఏలాంటి నిర్మాణాలు చేపట్టిన వారిపైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రెండు రోజుల క్రితం వార్త పత్రికల్లో వచ్చిన కథనాలకు ఆమె స్పందించారు. కుంటలోంచి అక్రమంగా మట్టిన తరలించిన వారిపై, కుంట శిఖంలో పనులు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నాయకులు పెంటన్న, ఉప సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు ఉన్నారు.

◆ **ఆకట్టుకున్న కనికట్టు విద్య**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని దేవులపల్లిలో సాధనాసురుల కనికట్టు విద్య ఆకట్టుకుంది. కరీంనగర్ జిల్లా వీనవంక మండలం చెల్పోర్ గ్రామానికి చెందిన సాధనాసురులు కౌడిపల్లి మండలం దేవులపల్లికి వచ్చారు. పద్మశాలి సంఘం సభ్యుల సూచనమేరకు టీంలీడర్ శంకర్ ఆధ్వర్యంలో సభ్యులు చంద్రమౌళి, రాములు, ఇస్తారి, సారా య్య, గోవర్ధన్, రాజు, కుమారస్వామి గ్రామంలో కనికట్టు విద్యను ప్రదర్శించారు. కార్యక్రమంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు సుధాకర్, కిషన్, రాములు, కృష్ణ, శ్రీనివాస్, తుల్జారం, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం**

తూప్రాన్: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్ఐ సురేశ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని ఘనపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలు, హక్కులపై, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీటీం పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **తహసీల్దార్ కార్యాలయం తనిఖీ**

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని తూప్రాన్ డివిజన్ ఆర్డీఓ జైచంద్రారెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు.